- అట్టహాసంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి నామినేషన్
- అడుగడుగునా హారతులు, నృత్యాలతో కోలాహలం
- శివానగర్ శివాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు జనమే జనం

ప్రభంజనం



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం



నామినేషన్‌కు హాజరైన జనసందోహంలో ఓ భాగం

ధర్మవరం: పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నామినేషన్ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు కదం తొక్కారు. ఇసుక వేస్తే రాలనంతగా జనం మధ్య కేతిరెడ్డి నామినేషన్ పర్వం కోలాహలంగా జరిగింది. బుధవారం స్థానిక శివానగర్‌లోని బచ్చునాగం పల్లి కాశీ విశ్వనాథ స్వామి ఆలయం వద్ద కేతిరెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం జన సందోహం నడుమ ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీ చేపట్టారు. శివానగర్, దిమ్మిల సెంటర్, చక్రవర్తి థియేటర్, తేరుబజార్, అంజుమన్ సర్కిల్, పీఆర్‌టీ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్ మీదుగా కాలేజ్ సర్కిల్ వరకు జరిగింది. వీధి వీధినా మహిళలు హారతులు పడుతూ కేతిరెడ్డికి స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణమంతా కేతిరెడ్డి నామినేషన్ కార్యక్రమం పండుగలా జరిగింది. అనంతరం కేతిరెడ్డి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు.

పెద్ద ఎత్తున హాజరైన చేనేతలు

కేతిరెడ్డి నామినేషన్ సందర్భంగా పట్టణంలోని 40 వార్డుల నుంచి చేనేతలు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. నియోజకవర్గంలోని ముదిగుబ్బ, ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల నుంచి రైతులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేతిరెడ్డికి భారీ క్రేన్‌లతో గజమాలను వేస్తూ ప్రజలు, నాయకులు అభిమానం చాటుకున్నారు. ర్యాలీలో దారి పొడవునా భవంతుల వద్ద వేచి చూస్తూ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ప్రజలు సంఘీభావం తెలిపారు.

ప్రత్యర్థులకు వణుకు పుట్టాలి

నామినేషన్ అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ప్రతి పేద వాడికి సాయం అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. 94 శాతం మంది పేదలకు నవరత్నాలు పథకాలు అందించి రూ.5వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. అందుకే తనకు పోటీగా ధర్మవరంలో టీడీపీ, బీజేపీ తరపున శ్రీరాం, సూరీ పోటీ చేయలేక పోయారన్నారు. ఇప్పుడు కొత్తగా ఢిల్లీ నాయకుడిగా చెప్పుకునే వ్యక్తి పోటీ చేస్తున్నారని ఆయన ఈ ఎన్నికల్లో డబ్బుతో ఇతర పార్టీల వారిని కొనుగోలు చేయడం, ప్రలోభ పెట్టడం, బెదిరించడం వంటి కొత్త సంస్కృతి తెస్తున్నారన్నారు. వీటిని నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏ ఒక్కరూ ఖాతరు చేసే పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో తర్వాత వచ్చే ఫలితాలలో వైఎస్సార్‌సీపీకి ప్రభంజనం చూసి ప్రత్యర్థులు ధర్మవరంలో పోటీ అంటే వెన్నులో వణుకు పుట్టాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గడ్డం శ్రీనివాసులు నేత, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, దాశెట్టి నాగరాజు, కాచర్ల అంజి, నీలూరిప్రకాష్, దాసరి లక్ష్మీనారాయణ (డీఎల్), బీరే కేశవ, కాచర్ల అంజి, గుర్రం రాజ, సిద్దిరాజేష, గడ్డం రంగ, బుడగల శంకర, గుద్దిటి సోమదాస్, పెణుజూరు సుధాకర్, బత్తలపల్లి మండల కన్వీనర్ గుమ్మళ్లకుంట జయరామిరెడ్డి, ధర్మవరం మండల కన్వీనర్ పోతుకుంట రామయ్య, పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, తాడిమర్రి మండల కన్వీనర్ రామాంజినేయులు, ముదిగుబ్బ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, సవాదల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ ర్యాలీని తిలకిస్తున్న జనం



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

రాప్తాడులో జనసంద్రం



రాప్తాడు బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



నామినేషన్‌కు హాజరైన జనసందోహం

- అట్టహాసంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్
- దారులన్నీ రాప్తాడు వైపే..
- వేల సంఖ్యలో నామినేషన్‌కు తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు



తల్లిదండ్రుల చేతుల మీదుగా నామినేషన్ పత్రాలను అందుకుంటున్న ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు: రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. సోదరులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, వదినలు తోపుదుర్తి నయనతా రెడ్డి, తోపుదుర్తి శైలజా రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ మంగమ్మ, ఎంపీ గోరంట్ల మాధవ్, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జిల్లా చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ ఐడీసీ చైర్మన్ నల్లప రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగే పరుశ్‌రామ్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శివ బాల తరలివచ్చారు. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడు ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేశారు.

పోటెత్తిన అభిమానులు

తోపుదుర్తిలో ప్రారంభమైన ర్యాలీ రంగంపేట క్రాస్, సనప, మదిగుబ్బ క్రాస్, బి.యాలేరు, ఆలమూరు క్రాస్, కట్టకింద పల్లి క్రాస్, రుద్రంపేట మీదుగా 44వ జాతీయ రహదారి మీదకు చేరుకోవడంతో అక్కడికి అప్పటికే చేరుకున్న పార్టీ శ్రేణులతో రుద్రంపేట ప్రాంతం జన సంద్రమైంది. అక్కడి నుంచి సాక్షి కార్యాలయం, ప్రసన్నాయపల్లి రోడ్డు, రాప్తాడుకు ఉదయం 11 గంటలకు ర్యాలీ చేరుకుంది. రాప్తాడుకు ర్యాలీ చేరుకోవడంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజలు ఒక్కసారిగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని చూడటంతో జై ప్రకాష్ రెడ్డి.. జైజై జగన్ .. రాప్తాడు గడ్డ.. ప్రకాష్ రెడ్డి అడ్డా అంటూ నినాదాలు చేశారు. రాప్తాడులోని నాలుగు రోడ్ల కూడలి నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు రెండు రోడ్లు జన సమూహంతో కిక్కిరిసిపోయింది. దారి పొడవునా మహిళలు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు.

చిట్రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాప్తాడు నుంచి తోపుదుర్తి వరకూ, తోపుదుర్తి నుంచి రాప్తాడు వరకు దాదాపుగా 1,000 బైకులతో నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అనంతపురం రూరల్ మండలంలోని ఉప్పరపల్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.శ్రీనివాసులు ఏర్పాటు చేసిన క్రేన్‌లో ఎమ్మెల్యే నిలబడి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అభివాదం చేశారు. ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ యర్రగుంట జనర్ధాన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ వెన్నపూ రవీంద్రా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అంబటి ఆదినారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు పామిడి వీరాంజనేయులు, సానే రాజా రెడ్డి, అంబటి అఖిల్ రెడ్డి, వైటీ శివా రెడ్డి, 6 మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

వాహనాల్లో తరలిన కార్యకర్తలు..

రాప్తాడు/చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాప్తాడు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్‌కు రాప్తాడు మండలంలోని 16 గ్రామ పంచాయతీలు, చెన్నేకొత్తపల్లి మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి, వైస్ ఎంపీపీలు బోయ రామాంజినేయులు, మన్నల వరలక్ష్మి, ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.

అడుగడుగునా అభిమానం

నామినేషన్ వేసేందుకు వెళ్తున్న ప్రకాష్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైటీ శివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి వందల వాహనాల్లో నామినేషన్‌కు బయలుదేరారు. తోపుదుర్తి గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే నడిచిన దారి పొడవునా పూలు చల్లుతూ స్వాగతం పలికారు. అంతేకాకుండా మహిళలు అడుగుఅడుగునా ప్రకాష్‌రెడ్డికి హారతులు పడుతూ.. గుమ్మడి కాయలు కొడుతూ ఆహ్వానించారు. తోపుదుర్తి, బి.యాలేరులో ప్రజలు గజమాలలతో సత్కరించారు. కట్టకింద పల్లిలో క్రేన్‌తో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గజమాల వేశారు.

పరిటాల కుటుంబాన్ని తరిమేద్దాం

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం, కోలాహలం చూస్తుంటే రాప్తాడులో విజయం అప్పుడే ఖాయమైపోయిందని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాప్తాడులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. అనంతరం వేలాదిగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు మాట్లాడారు. గత 25 సంవత్సరాలు ఫ్యాక్షన్ రాజకీయాలతో ఈ ప్రాంతంలో రక్తపాతాన్ని సృష్టించిన పరిటాల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించి రాప్తాడు నుంచి తరిమేద్దామని ఎంపీ గోరంట్ల మాధవ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గంలో ఎటువంటి ఫ్యాక్షన్ లేకుండా ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో పరిటాల కుటుంబం చేసిన రక్త చరిత్రను ప్రకాష్‌రెడ్డి చెరిపేసి, రైతులకు సాగునీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశామలంగా మార్చారన్నారు. రాప్తాడు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో పాటు హిందూపురం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న బోయ శాంతమ్మకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

తోపుదుర్తి నుంచి భారీ ర్యాలీ

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడులో నామినేషన్ వేసేందుకు సొంత గ్రామమైన తోపుదుర్తి నుంచి కుటుంబ సభ్యులతో ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉదయం 8 గంటలకే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. తొలుత ఎమ్మెల్యే తన తల్లిదండ్రులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, ప్రేమ కుమారి కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. శివాలయం, పెద్దమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8:30 గంటలకు ర్యాలీ ప్రారంభమైంది. రోడ్ షో వాహనంపై ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, గంగుల భానుమతి తదితరులు ఉన్నారు. అంతకుముందు కుటుంబ సభ్యులైన మనోరమ, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి నయనతారెడ్డి, తోపుదుర్తి శైలజారెడ్డి, తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి కలసి నామినేషన్ పత్రాలకు నివాసంలో పూజలు చేపట్టారు.

సమరోత్సాహం

- నామినేషన్ వేసిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మ
- వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- హాజరైన మాజీ ఎమ్మెల్యే కడపల



ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మ నామినేషన్‌కు హాజరైన జనం

పుట్టపర్తి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మ నామినేషన్ పర్వం ఆ పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపింది. బుధవారం వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో పుట్టపర్తి సత్యమ్మ ఆలయం, చిత్రావతి బైపాస్ రోడ్డు, ఆర్డీఓ కార్యాలయం వరకు రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చారు. మొదట ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పుట్టపర్తి గ్రామదేవత సత్యమ్మ, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి చిత్రావతి బస్టాండ్ మీదుగా చిత్రావతి బైపాస్ మీదుగా హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆర్డీఓ కార్యాలయానికి కలిసి భారీర్యాలీగా వచ్చారు. మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి అపర్ణారెడ్డి, కుమారుడు కిషన్‌రెడ్డితో కలిసి శ్రీధర్‌రెడ్డి ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను ఆర్డీఓ భాగ్యరేఖకు అందజేశారు. అలాగే కలెక్టరేట్‌లో శాంతమ్మ నామినేషన్ వేశారు.

సత్యసాయి జిల్లా ఏర్పాటు ఘనత మాదే

పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఘనత తమ ప్రభుత్వానిదేనని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం సత్యసాయి బాబా దీవెనలతో ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.1740 కోట్లతో జాతీయ రహదారి(342) పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇది పూర్తయితే బెంగళూరు, చెన్నై నగరాలకు రోడ్డు కనెక్టివిటీ ఏర్పడి పరిశ్రమలు వాటంతటవే వస్తాయన్నారు. వచ్చే కొన్ని నెలల్లో వాటిని ఆచరణలో పెడతామన్నారు. నియోజకవర్గంలో రూ.864 కోట్లతో 193 చెరువులు నింపే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రజలకు మంచి జరిగితేనే ఓట్లు వేయాలని చెప్పిన ఏకైక సీఎం వైఎస్‌జగన్ అన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా చేసినా ప్రజలు గుర్తుంచుకునేలా ఒక్క పథకమూ అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.

హోరెత్తిన జగన్నినాదం..

పట్టణంలో ఉదయం నుంచి వీధులనీ జై జగన్ నినాదంతో హోరెత్తాయి. పెద్దసంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు జెండాలు చేతబట్టి ముందుకుసాగారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని 6 మండాలాల నుంచి ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



ప్రజలకు నమస్కరిస్తున్న దుద్దుకుంట, బోయ శాంతమ్మ



మాట్లాడుతున్న దుద్దుకుంట, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే కడపల

కేతిరెడ్డి అత్యధిక మెజారిటీ సాధించడం ఖాయం



తాడిమర్రి నుంచి వెళుతున్న తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో మరోసారి గెలవడం ఖాయమని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, పార్టీ శ్రేణులతో కలసి ఆయన ధర్మవరంలో జరిగిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నామినేషన్‌కు వందలాది వాహనాల్లో వేలాదిగా తరలివెళ్లారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బండారు పెద్దఓబిలేసు, ఆర్వేటి కాటమయ్య పాల్గొన్నారు.

బత్తలపల్లి: ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలానికి చెందిన నాయకులు బుధవారం తరలివెళ్లారు. తొలుత గ్రామాల నుంచి బత్తలపల్లిలోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి పెద్ద సంఖ్యలో వాహనాల్లో ర్యాలీగా బయలుదేరి ధర్మవరం వెళ్లారు. బత్తలపల్లి కూడలిలో పెద్ద ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ, జై జగన్..జై కేతిరెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

దుద్దుకుంట నామినేషన్‌కు తరలిన జనం



కొత్తచెరువు నుంచి నామినేషన్‌కు వెళ్తున్న జనం

కొత్తచెరువు: మండలం నుంచి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భారీగా జనం తరలివెళ్లారు. మండల కేంద్రంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రీ రెడెప్పరెడ్డి జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, ట్రేడ్ యూనియన్ నాయకులు అంగడి సోమశేఖర్‌రెడ్డి, కాపు సంఘం నేత దాల్‌మిల్‌సూరి ఆధ్వర్యంలో బయలుదేరారు. మండలంలోని 15 పంచాయతీల నుంచి దాదాపు 6 వేలమంది 3 వేల బైక్‌లతో భారీ ర్యాలీ చేపట్టారు.

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి బుధవారం మండల నలుమూలల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఎస్.ఎనుమలవారిపల్లి సమీపంలోని దేవరగుళ్ల లక్ష్మీనరసింహ స్వామి, నల్లసింగయ్యగారిపల్లిలో తమ ఇలవేల్పు సొప్పలమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ వేయడానికి పుట్టపర్తికి తరలివెళ్లారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు వందలాది వాహనాల్లో వేల సంఖ్యలో పుట్టపర్తికి తరలివెళ్లారు.

పుట్టపర్తి: పుట్టపర్తిలో బుధవారం జరిగిన వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నామినేషన్‌కు బుక్కపట్నం మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. రిటైర్డు పీఆర్ డీఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకులు, ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

సంక్షిప్త సమాచారం

నేడు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ నామినేషన్

కదిరి: వైఎస్సార్‌సీపీ తరఫున కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎస్ మక్బూల్ అహ్మద్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ అభిమానులు, కార్యకర్తలు హాజరుకానున్నారు. స్థానిక నానా దర్గా నుంచి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీతో ఆయన నామినేషన్‌కు బయలు దేరనున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన బుధవారం సమావేశమై నామినేషన్ మహోత్సవాన్ని విజయవంతంపై చర్చించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కుల, మతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ అందుతున్నాయని, అందుకే తన నామినేషన్‌కు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి హాజరుకానున్నారు.

ఎన్పీకుంట: వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ గురువారం నిర్వహించే నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి తెలిపారు. మండలం నుంచి ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, సామిరెడ్డి, గ్రామకన్వీనర్ అస్లం, నాయకులు తిరుమల నాయుడు, ఆంజన్‌రెడ్డి, అల్లాబక్షు, సుబ్బారెడ్డి, శ్రీరాములు, చెన్నక్రిష్టారెడ్డి, రామచంద్ర ఉన్నారు.

తొమ్మిది నామినేషన్లు దాఖలు

ధర్మవరం అర్బన్: ధర్మవరం అసెంబ్లీ స్థానానికి బుధవారం తొమ్మిది నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ రంగన అశ్వర్థనారాయణ, ఆల్ ఇండియా కిసాన్ జనతా గట్టు చైతన్య, జైభీమ్‌రావు భారత్ ధారా శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బీఎల్‌ఓసీ పార్టీ వీరనారాయణస్వామి, స్వతంత్ర అభ్యర్థులుగా బీరే సోమశేఖర్, కవిత రెండుసెట్లు, బీజేపీ తరఫున సత్యకుమార్ నామినేషన్ వేశారన్నారు.

కదిరి అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కదిరి అసెంబ్లీ స్థానానికి బుధవారం 3 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండకమర్ల షానవాజ్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థిగా తూముకుంట సురేష్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ముచ్చుకోట రాఘవేంద్ర ఉన్నారు.

సెమిస్టర్ పరీక్షల ఆకస్మిక తనిఖీ

ధర్మవరం అర్బన్: కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను బుధవారం ఎస్‌కే యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ హుసేన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డికి సూచించారు.

వలంటీర్ల రాజీనామా

గాండ్లపెంట: వేపరాల సచివాలయంలో విధులు నిర్వహించే 12 మంది వలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. బుధవారం ఎంపీడీఓకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

నామినేషన్‌కు తరలిన డా. బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ నామినేషన్‌కు కదిరి నుంచి పుట్టపర్తికి ఆ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా. బత్తల వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దెత్తున కార్యకర్తలు ప్రజలు తరలివెళ్లారు.

28న ఆంధ్రులతో మక్బూల్ ఆత్మీయ కలయిక



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఈనెల 28న బెంగళూరులోని ఎలక్ట్రానిక్స్ సిటీ, దొడ్డతోగూరులోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగంతో పాటు కదిరి నియోజకవర్గ ఓటర్లతో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈమేరకు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయనతో పాటు హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా పోస్టర్‌తో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీని ఆదరించడానికి బెంగళూరులో నివసిస్తున్న తెలుగు వారందరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. జగనన్న రెండోసారి అధికారంలోకి రాగానే కదిరి, పుట్టపర్తి నియోజక వర్గాల నుంచి బెంగళూరుకు వలస వెళ్లిన వారందరినీ తిరిగి వారి సొంత గ్రామాలకు రప్పించి వారికి అవసరమైన ఉపాధి కల్పించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో భాస్కర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నంలో పార్టీ సీనియర్ నేత, రిటైర్డు డీఈ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ నుంచి 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి భాస్కర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో గంగాద్రి, డేవిడ్, మనోహర్, నాగభూషణ, ఇమామ్‌సాబ్, ఆంజనేయులు, శీన, నవీన్, అరవింద్, అగ్రహారం సాయి, చరణ్‌కుమార్, జానీ, సుధాకర్, మౌలా, బాబాఫకృద్దీన్, గణేష్ ఉన్నారు. కార్యక్రమంలో మండల బూత్ లెవల్ మేనేజర్ పతంజలి,నాగభూషణ, నీలూరి ఈశ్వర్, చిట్రా నారాయణ స్వామి, శ్రీనివాసులు, డీలర్ శంకర్, ఓబిలేసు, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

తలుపుల : బీజేపీ తలుపుల మండల మాజీ అధ్యక్షుడు ఆదినారాయణ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. బీఎస్ మక్బూల్ ఆదినారాయణకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదినారాయణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, ఎంపీపీ రఫీనాయక్, సీనియర్ నేత కుర్లి శివారెడ్డి, సర్పంచ్ షేక్షావలి పాల్గొన్నారు.